నేటి దినపత్రిక
17వ వసంతంలోకి...
# సూర్య
## ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 4 డిసెంబర్ 2023 పేజీలు 8

## మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దు...
6లో





కల్లాలలో వున్న ధాన్యాన్ని

## తక్షణమే మిల్లులకు తరలించాలి

రెండు మూడు రోజుల పాటు వరికోతలను వాయిదా వేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీ రావు

2లో

తుఫాను ప్రభావిత మండలాలపై

## ప్రత్యేక దృష్టి సారించాలి

- తుఫాన్ షెల్టర్లను, పునరావాస కేంద్రాలలో వసతులు ఏర్పాట్లు చేయాలి 2
- ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చేపట్టాలి : కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



విభిన్న ప్రతిభావంతుల సాధికారతకు

# ప్రభుత్వ కృషి

- ప్రత్యేక పథకాలను, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెంది సాధికారత సాధించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు జరిగాయి. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణువర్ధన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ డైరెక్టర్ బి.రవిప్రకాష్ రెడ్డి విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులతో కలిసి జ్యోతిప్రజ్వలన

మిగతా 2లో



ఈదురగాలులతో..

## ముసిరేసిన దివిసీమ

వివరాలు 3లో

## రేపే సాధికార బస్సు యాత్ర



వివరాలు 8లో



## విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ నేతలు

వివరాలు 4లో

(మొదటిపేజీ తరువాయి)

## కల్లాలలో వున్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలి



**విజయవాడ డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫాను నేపథ్యంలో పంటలకు నష్టం జరగకుండా రైతులు రెండు మూడు రోజుల పాటు వరికోతలను వాయిదా వేసుకోవాలని యిప్పటికే కోత కోసి కల్లాలలో వున్న ధాన్యాన్ని తక్షణమే లారీల్లో మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. మిచౌంగ్ తుఫాన్ వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీ రావు జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ ఆదివారం క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ఆయన మాట్లాడుతూ తుఫాను దృష్ట్యా జిల్లాలో వరి పండించిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు జాగ్రత్త చర్యలు సత్వరమే చేపట్టాలన్నారు. వర్షాల వలన పంట దెబ్బ తినకుండా రైతులు వరి కోతలను రెండు మూడు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు.రైతులు ఇప్పటికే వరి కోతలు కోసి వుంటే తక్షణమే ధాన్యాన్ని లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వర్షాలకు ధాన్యం తడిసి దెబ్బతిని రైతులు నష్టపోరాదని స్పష్టం చేశారు. తడిసి దెబ్బ తిని తేమ శాతం వున్నప్పటికీ ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామన్నారు. ఆర్డీవోలు తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు, కస్టోడియన్ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు వరి కోతలు చేపట్టకుండా చర్యలు తీసుకోవటంతో పాటు కోసి సిద్ధం గా వున్న ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలు, మిల్లులకు తరలించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు అన్నారు.

## తుఫాను ప్రభావిత మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మీచౌంగ్ తుఫాను వలన ధాన్యానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా తక్షణమే లారీల్లో మిల్లులకు తరలించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజా బాబు ఆదేశించారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్దిరోజా జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో నిర్వహించి మీచౌంగ్ తుఫాను నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీచౌంగ్ తుఫాను ప్రభావిత మండలాలైన నాగాయలంక, కృత్తివెన్ను, కోడూరు, మచిలీపట్నం, బంటుమిల్లి, అవనిగడ్డ, మోపిదేవి మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు సత్వరమే పూర్తి చేయాలన్నారు. తుఫాన్ షెల్టర్లను, పునరావాస కేంద్రాలను తనిఖీ చేసి తక్షణమే కావాల్సిన వసతులు ఏర్పాట్లు చేయాలన్నారు. తుఫాన్ నేపథ్యంలో నాలుగు రోజులు వరి ధాన్యం కోతలు ఆపాలని చెప్పామన్నారు. మిల్లుల దగ్గరే ఎక్కువగా ధాన్యంతో లారీలు ఉంటున్నాయని తక్షణమే వాటిని ఖాళీ చేయించి రైతుల దగ్గరికి పంపించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడు రోజులుగా రోడ్లపైనే ధాన్యం ఎండుతున్నదని వెంటనే లారీలకు ఎక్కించి మిల్లులకు చేర్చాలని సూచించారు. మిల్లుల నిల్వ సామర్థ్యం ఎంతోనో తెలుసు కాబట్టి ఆ మేరకు మిల్లుల దగ్గరికి ధాన్యంతో లారీలను పంపించాలన్నారు. వర్షాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం తడిసి దెబ్బతినరాదని, రైతులు నష్టపోరాదని స్పష్టం చేశారు. ప్రతి మండలంలో ఎన్ని లారీలు ఉన్నాయి ఏం జరుగుతుందో తెలుసుకోకపోతే ఎలా అని ప్రశ్నిస్తూ ఎవరైనా లారీలు సరఫరా చేసే యజమానులు గానీ, కాంట్రాక్టర్లు గానీ ముందు ఒప్పందం ప్రకారం సరఫరా చేయకపోతే వారిని బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం వారిపై క్రిమినల్ కేసులు బనాయించాలని హెచ్చరించారు. లారీల కాంట్రాక్టర్లు గానీ యజమానులు కానీ మిల్లర్లు గాని ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే ఈ అత్యవసర పరిస్థితిలో ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ ఖచ్చితమైన విధానాన్ని అనుసరించాలని స్పష్టం చేశారు. ఆర్డీవోలు తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు, కస్టోడియన్ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి రోడ్లపై వున్న ధాన్యాన్ని లారీలకు ఎక్కించి మిల్లులకు తరలించేలా పర్యవేక్షించాలన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల సాధికారతకు ప్రభుత్వ కృషి







(మొదటిపేజీ తరువాయి)

చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విశేష కృషి జరుగుతోందని పేర్కొన్నారు. 1995 దివ్యాంగుల చట్టాన్ని సవరిస్తూ 2016లో దివ్యాంగుల హక్కుల కొత్త చట్టానికి రూపకల్పన చేసి ఈ ఏడాది కొత్తగా మార్గదర్శకాలు, నిబంధనలు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ చట్టం మేరకు జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన విభిన్నపతిభావంతుల సంక్షేమం, అర్జీల పరిష్కారానికి ఒక కొత్త కమిటీ ఏర్పాటైందని.. ఈ కమిటీ ద్వారా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతుల గ్రీవెన్స్ రిడ్రెసల్ కోసం అధికారిని నియమించినట్లు వెల్లడించారు. విభిన్న ప్రతిభావంతులను ఎవరైనా తక్కువగా చూసినా, వివక్ష చూపినా చట్టం ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 2022-23లో దాదాపు రూ. 31 లక్షలు విలువచేసే, 2023-24లో రూ. 1.78 కోట్ల విలువచేసే మూడు చక్రాల సైకిళ్లు, వీలుఛైర్లు, శ్రవణ యంత్రాలు, ల్యాప్‌టాప్, టచ్‌ఫోన్లు, బ్యాటరీతో నడిచే మోటారు వాహనాలు, మూడు చక్రాల మోటారు వాహనాలు తదితరాలను అందించినట్లు వివరించారు. స్టీఫెన్ హాకింగ్, సుధాచంద్రన్ వంటివారు వైకల్యాన్ని అధిగమించి సాధించిన విజయాలు అపూరపమైనవని.. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్న ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు బాగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులకు కూడా నమస్కారాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.

### దేశంలో ఎక్కడాలేని విధంగా విభిన్న ప్రతిభావంతులకు సామాజిక భద్రత

**శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్**

విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను వివిధ ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు కన్నపిల్లల్లా చూస్తున్నాయని పేర్కొన్నారు. నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రభుత్వం రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విశేష కృషిచేస్తోందని.. సామాజిక భద్రత కల్పించేందుకు వివిధ పథకాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతులకు సామాజిక భద్రత కల్పించేందుకు రూ. 3 వేలు నుంచి రూ. 10 వేల వరకు పెన్షన్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఏటా వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యా కోర్సుల్లో 5 శాతం సీట్లను దివ్యాంగులకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేయడమైందన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీఅయినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థానాలకు ఏదగాలని.. వారికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. గుణదలలో వివిధ యాజమాన్యాల కింద ఉన్న విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంస్థలకు అవసరమైన సహాయసహకారాలు అందించనున్నట్లు ఎమ్మెల్యే విష్ణువర్ధన్ తెలిపారు.

### సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ఏకీకృతం

**డైరెక్టర్ బి.రవిప్రకాష్ రెడ్డి**

రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.రవిప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది విభిన్న ప్రతిభావంతుల కొరకు, విభిన్న ప్రతిభావంతులతో, విభిన్న ప్రతిభావంతుల చేత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు వారిని ఏకీకృతం చేయడం అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు వివరించారు. సమాజంలోని అన్ని వర్గాలు సమాన అవకాశాలు పొందుతూ ముందుకెళ్లినపుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభాంతుల సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులైన ప్రభుత్వ ఉద్యోగులకు అదనంగా ఏడు స్పెషల్ సీఎల్‌లు మంజూరుచేసినట్లు వెల్లడించారు. 21 రకాల డిజేబిలీట్‌ను నోటిఫై చేసిందని.. వారిందరికీ ప్రత్యేకంగా సర్టిఫికెట్లు జారీచేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సామాజిక భద్రతా పెన్షన్లు, అన్ని రంగాల్లోనూ విభిన్న ప్రతిభావంతులకు మేలుచేకూర్చేలా వాతావరణం, రాష్ట్రస్థాయి సలహా కమిటీలు, అర్జీల పరిష్కారానికి ఏర్పాట్లు, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు తదితరాలను రవిప్రకాష్‌రెడ్డి క్షుణ్ణంగా వివరించారు.

వేడుకల్లో భాగంగా సాయిప్రేమ్, చేయూత, శిరీష రిహాబిలిటేషన్ సెంటర్, విజయమేరీ తదితర సంస్థల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేదులకను పురస్కరించుకొని వినికిడి పరికరాలు, ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు కలెక్టర్ డిల్లీరావు, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, డైరెక్టర్ బి.రవిప్రకాష్ రెడ్డి తదితరులు అందించారు. వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార కార్పొరేషన్ ఎండీ ఎంకే కుమార రాజా, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి వాడ్రేవు కామరాజు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ప్రతినిధి బి.కిరణ్‌రాజు, వివిధ ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## ఆంధ్ర రత్న భవన్‌లో కాంగ్రెస్ సంబరాలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజ యకేతనం ఎగరవేయడంతో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసిసి) అధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు నేతృత్వంలో విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ కార్యా లయం ఆంధ్ర రత్న భవన్ లో కాంగ్రెస్ నాయకులు శ్రేణులు ఆనందోత్సా మాలతో సంబరాలు జరుపుకున్నారు. భారీ ఎత్తున టపాసులు కాల్చారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆంధ్ర రత్న భవన్ లో పెద్ద టీవీ స్క్రీన్ ఏర్పాటు చేసి తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు ,శ్రేణుల సంబరాలను తిలకించారు .ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రదర్శించిన కాంగ్రెస్ నాయకుల సమన్వయం, సమైక్యత స్ఫూర్తితో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి ఫలితంగా కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించినట్లు తెలిపారు. ఇదే విధమైన సమన్వయం, ఐకమత్యంతో ఆంధ్ర ప్రదేశ్ లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాల సహకారంతో కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తుందని రుద్రరాజు స్పష్టం చేశారు. ఆంధ్ర రత్న భవన్లో జరిగిన సంబరాలలో ఏపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, జంగా గౌతమ్, విజయవాడ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, ఏపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అర్ రామమూర్తి, కొలనుకొండ శివాజీ, ధనేకుల మురళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని స్వీట్లు పంచారు.

## జాతీయ స్థాయి స్కూల్ బ్యాండ్ పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్

### పైప్ బ్యాండ్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం సాధించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (తాడేపల్లిగూడెం) బృందం

### అభినందించిన విద్యాశాఖా ఉన్నతాధికారులు



**విజయవాడ మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి స్కూల్ బ్యాండ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు (తాడేపల్లి గూడెం) బృందం ప్రథమ స్థానం దక్కించుకున్నట్లు రాష్ట్ర స్కూల్ బ్యాండ్ నోడల్ అధికారి జి.భానుమూర్తిరాజు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో (పైప్ బ్యాండ్ - బాలురు) విభాగంలో ప్రథమ స్థానం దక్కించుకున్న తర్వాత, ఆదివారం (డిసెంబరు 3న) కేరళలోని తిరువనంతపురం జీవీరాజా స్పోర్ట్స్ స్కూల్లో జరిగిన సౌత్ జోన్ జాతీయ స్థాయిల్లో పాల్గొన్నారు. అక్కడ 9 రాష్ట్రాలతో పోటీ పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రథమ స్థానం నిలబెట్టడం గర్వకారణమని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు విద్యార్థి బృందాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల కవాతులో ఈ బృందం పాల్గొనున్నారు.

# స్పందన మానసిక వికాస కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




**గన్నవరం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం దావాజిగూడెం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రం లో ఆదివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా విచ్చేసిన గన్నవరం యం.పీ.పీ అనగాని రవి మాట్లాడుతూ వైకల్యం ఉందని ఎటువంటి పరిస్థితులలో భాధ పడవద్దుని ఆత్మ స్థైర్యంతో ముందుకి వెళితే విజేత నిలవచ్చుని చాలా మంది నిరూపించారని ఆయన అన్నారు. గన్నవరం ప్రాంతంలో స్పందన మానసిక వికాస కేంద్రం లో దివ్యాంగులకు సమాజం స్పందించే సేవలకు ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. నిరంతరం దివ్యాంగులకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భొజన సేవలను అందించడం చాలా గొప్ప కార్యక్రమమని ఈ సమాజం మనకు ఏమి ఇచ్చిందని కాదు ఈ సమాజానికి మనం ఏమి చేసామని ముఖ్యమని వెంకట్ మంచి లక్ష్యంతో స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసారని లక్ష్యాన్ని సాధించడానికి మనమంతా తోడ్పాటు అందించాలని అనగాని అన్నారు. ఆర్ధిక నిపుణులు గన్నే వెంకటరావు మాట్లాడుతూ స్పందనలో దివ్యాంగులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, నిస్వార్థంతో చేస్తున్న సేవలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని గన్నే అన్నారు. స్పందన వంటి స్వచ్ఛంద సంస్థలకు సహాయ సహకారాలు అందించాలని గన్నె వెంకటరావు పిలుపునిచ్చారు. కరోనా పేరు చెబితే భయపడే రోజుల్లో వేలాదిమంది కి సేవలు అందించిన సంస్థ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అని గన్నే అన్నారు. స్పందనలో దివ్యాంగులకు అత్యుత్తమమైన సేవలను అందిస్తున్న సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను,సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్‌కు గన్నవరం యం.పీ.పీ. అనగాని అతిధులు ఘనంగా సత్కరించారు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరిం చుకొని ప్రభుత్వ, ప్రవేటు రంగంలో సేవలు అందిస్తున్న సంకాబత్తుల హరినాధ్ ( ప్రభుత్వ రంగం విజయనగరం జిల్లా) బూధాటి శ్రీనివాస్ రావు(ప్రభుత్వం రంగం : కృష్ణా జిల్లా) కమ్మిలి గీతాంజలి ( ప్రవేటు రంగం ఏలూరు జిల్లా) వి.ఎన్.ఎస్.ఆర్ ప్రసాద్ : ప్రభుత్వం రంగం కృష్ణా జిల్లా) యస్.కె బాజి బాషా (ప్రవేటు రంగం కృష్ణా జిల్లా) అన్నం లక్ష్మీ (ప్రవేటు రంగం కృష్ణా జిల్లా) స్పందన హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సేవారత్న పురస్కారాలతో సత్కరించారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన స్పందన బాలుడు మాదు జగదీష్‌కి సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. విజయవాడ వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్తంశెట్టి దుర్గా కిషోర్ ఆధ్వర్యంలో భొజన ఏర్పాట్లు చేయగా, విజయవాడ సాయి జ్ఞాన యజ్ఞం ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి.తిరుపతి రావు స్పందన బాలలకు బహుమతులు అందించారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో అతిధులకు సత్కరించారు. సమృద్ధి పౌండేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ జైనాధ్, ప్రియదర్శిని ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ నిర్వహించి స్పందన బాలలకు స్వీట్లు బహుమతులు అందజేసారు. స్పందనలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఎంతో ఘనంగా జరిగినందుకు సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున సంకాబత్తుల రజిత వెంకట్ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉంగుటూరు మండలం వైస్ యం.పీ.ఫీ ఆర్నేపల్లి సింహాచలం, వీనస్ బుక్ సెంటర్ అధినేత మోటమర్రి శేఖర్,ఉమా ఐశ్వర్య ట్రేడర్స్ అధినేత గొపిశెట్టి వీరస్వామి, కమ్మిలి సూర్యనారాయణ మూర్తి, గన్నవరం బార్ అసోసియేషన్ మాజీ చైర్మన్ అడ్వకేట్ అమర్తల సోము, ఐకాన్ అకాడెమీ డైరెక్టర్ వీరబత్తిన ఆమల దాస్,మెజిషియన్ కృష్ణ బాబు, హేమరాజ్,బండి కిషోర్ కుమార్, బావిశెట్టి ప్రదీప్, కొలవెన్ను నాని, స్పందన సిబ్బంది,హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సభ్యులు,కాలేజి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## క్షణాల్లో కావలసిన వస్తువులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాజస్థానీలు మనకు కావలసిన వస్తువులను మన కళ్ళ ముందే క్షణాల్లో తయారు చేస్తున్నారు. రాజస్థాన్ నుండి పొట్ట చేత పట్టుకుని బతుకు తెరువు కోసం రాష్ట్రాలను దాటుకుని ఆంధ్ర రాష్ట్రంలోని అవనిగడ్డ ప్రాంతానికి తరలివచ్చి ప్రధాన రోడ్డు ప్రక్క భాగాల్లో ఇనుప వస్తువులతో కత్తిపీటలు, కత్తులు వంటి వస్తువులను అప్పటికప్పుడే మన కళ్ళ ముందే క్షణాల్లో తయారు చేసి అందచేస్తున్నారు. కూటికోసం కోటి విద్యలు అన్నట్లుగా రహదారి ప్రక్క భాగాల్లోనే చిన్న చిన్న కొలాలను తత్కాలికంగా ఏర్పాటు చేసుకుని క్షణాల వ్యవధిలోనే వస్తువులను తయారు చేసి ఇస్తూ జీవనం సాగిస్తున్నారు. నిజంగా ఇటువంటి వారిని ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## దహన సంస్కారాలకు హెల్పింగ్ హాండ్స్ సాయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గూడూరు మండలం మల్లవోలులోని ముదిరాజ్ పాలానికి చెందిన పిండి మంగమ్మ అనే నిరుపేద మహిళ చనిపోయింది ఈమె దహన సంస్కారాలు నిమిత్తం మల్లవోలుకు చెందిన హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ 5000 రూపాయలు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, కోలా వాసు నాయుడు, వాకాలయ్య సుబ్రహ్మణ్యం, ముదిరాజు పాలానికి చెందిన పెద్దలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం (04.12.2023) ఉదయం 10: 00 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.30 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను గ్రామ,వార్డు సచివాలయం, మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించవచ్చునని కలెక్టర్ డిల్లీ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## నాలుగు దశాబ్దాలుగా భారతదేశ ఆరోగ్యాన్ని పెంపొందిస్తోన్న టాటా సాల్ట్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నాలుగు దశాబ్దాలుగా, భారతీయ గృహాల్లో విశ్వాసం, స్వచ్ఛతకు చిహ్నంగా టాటా సాల్ట్ ఉంది. ఇప్పుడు, మరింత గొప్ప నమ్మకంతో, దాని విలువైన వినియోగదారుల శ్రేయస్సు కోసం దాని స్థిరమైన అంకితభావాన్ని పునరుద్ధరించింది. టాటా సాల్ట్ ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సు కోసం అధిక నాణ్యత, అయోడైజ్డ్ ఉప్పును అందించడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రాంతంలోనే కాకుండా భారతదేశం అంతటా శుద్ధీకరణ, నాణ్యతకు బెంచ్ మార్క్ నిలిచిన టాటా సాల్ట్, ప్రయోగశాల పరీక్ష ద్వారా ధృవీకరించబడినట్లుగా, దేశవ్యాప్తంగా ఉప్పుల్లో అత్యున్నతంగా శుద్ధి చేయబడిన సాల్ట్ గా ఉద్భవించింది. పరిశ్రమలో అగ్రగామిగా, టాటా సాల్ట్ దేశం యొక్క శ్రేయస్సు పట్ల తమ నిబద్ధతకు గర్విస్తోందని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్యాకేజ్డ్ ఫుడ్స్ ఇండియా ప్రెసిడెంట్ దీపికా భాన్ పేర్కొన్నారు. భారతదేశం యొక్క అయోడైజేషన్ ప్రయాణానికి మార్గదర్శకుడిగా, టాటా సాల్ట్ అయోడిన్ లోపంపై దేశం యొక్క పోరాటంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ బ్రాండ్ భారతదేశంలో అయోడైజేషన్ ఉద్యమంలో ముందంజలో ఉందని అన్నారు. పిల్లలలో మానసిక అభివృద్ధికి కీలకమైన, సూక్ష్మపోషకమైన అయోడిన్కు సరైన మొత్తంలో లభిస్తుందనే హామీ టాటా సాల్ట్ ఇస్తుందని చెప్పారు.

## ఈదుర గాలులతో ముసిరేసిన దివిసీమ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం క్రమేపి బలపడటంతో దివిసీమ వ్యాప్తంగా ఈదుర గాలులతో చిరుజల్లులు పడుతున్నాయి. అధికారులు తుఫాను హెచ్చరికల నేపధ్యంలో దివిసీమ వ్యాప్తంగా ప్రజలు అప్రమత్తం అయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను త్వరితగతిన సురక్షితమైన ప్రదేశాలకు తరలివెళ్ళాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తుఫాను హెచ్చరికలో భాగంగా కార్తీక సోమవారం సందర్భంగా మండల పరిధిలోని దక్షిణ చిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారినాలెం కృష్ణానదీపాయల నడుమ స్వయంగా వెలసిన బాలశివశంకర్ భగవాన్ ఆలయంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ ఆదివారం తెలిపారు. సోమ, మంగళవారాలు రెండు రోజుల పాటు భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని బాపట్ల, మచిలీపట్నాల మధ్య వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని, కోసి కుప్పలు వేసిన వరి ధాన్యం, గుట్టలు చేసిన వరి ధాన్యాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి బద్రపరుచుకోవాలని అధికారులు సూచనలు చేయడంతో నోటికాడికి వచ్చిన పంట చేజారిపోతుందనే ఆందోళనలో దివి రైతాంగం ఉన్నారు.

## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్





**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాలపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రారంభించారు. శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సేవా సమితి సభ్యులను అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీని శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సమితి కన్వీనర్ ఉప్పుటూరి వాసుదేవ రావు,గ్రామ సర్పంచ్, స్థానికప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారి కల్యాణ మహోత్సవంలో సౌమ్య

**నందిగామ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** మండలంలోని అడవిరావులపాడు గ్రామంలో ఆదివారం శివాలయం దేవాలయంలో జరుగుచున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలతో కలిసి పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రసాదు, బొందలపాటి రామకృష్ణ, వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తుల ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

**గన్నవరం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** కలెక్టర్ కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి ఆదేశాల మేరకు రాబోవు మిచౌంగ్ తుఫాను కారణంగా ఏర్పడు ప్రకృతి విపత్తుల ఎదురుకొనందుకు ముందస్తు చర్యలు తీసుకునే భాగంగా ఆదివారం ఉంగుటూరు గ్రామాములో ఎం.పి.డి.ఓ. జి.ఎస్.వి శేషగిరరావు ఉంగుటూరు రైతు సోదరులను కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతు పండించిన ధాన్యాన్ని తుఫాను తీవ్రత ఉన్న కారణం గా రోడ్ల పైన అరపోసిన ధాన్యాన్ని పట్టాలను సరయిన రీతిలో కప్పుకొని జాగ్రత్త గా సంచుల లో ఎత్తిన ధాన్యాన్ని ట్రాక్టర్ ల లో నిల్వ చేసుకొనుటను అనువునా ఉన్న ప్రదేశాలలో జాగ్రత్త చేసుకొనగలరని, రైతులను స్వయంగా కలసి సూచనలు ఇచ్చారు. అలాగే వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఎప్ప టికప్పుడు రైతులకు తగు సూచనలు ఇస్తూ పంట నష్టం నివారించాలి అని, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఈ రోజు నుండి ఆయా సచివాలయంలో అందుబాటులో ఉండి ఉన్నతాధికారులు నుండి వచ్చిన అదేశములు తప్పక పాటించుచూ ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనుల నిర్వహించాలి, విద్యుత్, త్రాగునీరు సరఫరా అటకం లేకుండా చూడాలి అని తెలిపారు.



## ఘనంగా శౌంరి నాగరాజు జన్మదిన వేడుకలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** రాష్ట్ర బీసీ సేన అధ్యక్షులు, ఉద్యమాల రథసారథి శౌంరి నాగరాజు జన్మదిన వేడుకలను కోడూరు మండల బీసీ సేన ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కోడూరు 5వ వార్డు లో ఆదివారం ఏర్పాటు చేసిన కేకును బీసీ సేన సీనియర్ నాయకులు అద్దంకి పాండురంగారావు, కోడూరు మండల బీసీ సేన అధ్యక్షులు కొండవీటి సురేష్ కేక్ కట్ చేసి నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల బీసీ సేన అధ్యక్షులు కొండవీటి సురేష్ మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై శౌంరి నాగ రాజు అలుపెరగని పోరాటం చేశారని, కోడూరు మండలంలో అనేక సమ స్యలకు మద్దతుగా నాగరాజు నిలబడ్డారని, నాగరాజు పుట్టినరోజు వేడుక లను గత మూడు సంవత్సరాలుగా కోడూరు మండల బీసీ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీ సేన సీనియర్ నాయకులు అద్దంకి పాండు రంగారావు మాట్లాడుతూ ఉద్యమాలకు శౌంరి నాగరాజు ఎప్పుడు కూడా ముందు ఉండేవారని, ఎటువంటి చిన్న సమస్య వచ్చినా కూడా అండగా ఉంటూ అనేక సమస్యలపై పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సేన నాయకులు వేముల వెంకటేశ్వరరావు, తిరుపతి వీరాంజనేయులు, రామాను రామ్మోహన్రావు, ఉప్పు చిన్న వెంకటేశ్వరరావు, బండారు రవీంద్ర, తిరుపతి వెంకట నాంచారయ్య, తిరుపతి ప్రసాద్, తిరుపతి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపాలెంలో ఓటు నమోదు కార్యక్రమం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శని, ఆదివారాలు రెండు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తం గా ఓటు నమోదు కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఆదివా రం మండల పరిధిలోని అ శ్వరరావుపాలెం గ్రామంలోని ఓటు హక్కు లేని వారు ఓటు నమోదు చేయాలని వి.ఆర్.ఓ వాసంతికి ఓటర్ నమోదు అర్జీని సమర్పిం చారు. ఓటు నమోదుకు నెల ఆఖరి వరకు సమయం ఉండటంతో పాత ఓటర్ లిస్ట్‌లో పేర్లు ఉన్నది....లేనిది చూసుకుని మార్పులు చేర్పులు చేసుకు నేందుకు బూత్ లెవల్ అధికారులకు అర్జీ సమర్పిస్తున్నారు.

## కౌలు రైతుల కన్వీనర్‌గా భూపతి సుబ్రహ్మణ్యం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బిజెపి కౌలు రైతుల నియోజకవర్గ కన్వీనర్‌గా భూపతి సుబ్రహ్మణ్యాన్ని రాష్ట్ర కౌలు రైతుల కన్వీనర్‌గా జివి నగరాయులు ఆదివారం నియమించారు. అవనిగడ్డలో వంతెన సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో భూపతి సుబ్రహ్మణ్యానికి పార్టీ కండువా కప్పి నియోజకవర్గ కౌలు రైతుల కన్వీనర్‌గా ప్రకటించి మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా భూపతి బిజెపి కార్యకర్తగా, నాయకుడిగా ప్రజా సమస్యలను వెలుగులోనికి తీసుకురావడం, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని రైతుల సమస్యలను శక్తి వంచన లేకుండా ప్రభుత్వ యంత్రాంగాల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి ప్రయత్నం చేయగలిగిన వ్యక్తి సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భోగాది చంద్రశేఖరన, గుండాబత్తిన గీతాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక సమారాధనలు ఐక్యమత్యానికి వేదికలు




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం వడ్రంగి పనివారి సంఘం ఆధ్వర్యంలో మచిలీపట్నం రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీ నాయకులు హాజరయ్యారు. సంఘ లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలాజీ మాట్లాడుతూ కార్తిక సమారాధన ఐకమత్యానికి వేదికలని, ప్రజలందరూ తమలోని కల్మషాన్ని పక్కన పెట్టి కలిసి ఉండడానికి కార్తీక సమారాధన దోహద పడతాయని అన్నారు. కార్తీక మాసంలో సముద్ర స్థానం, దీప దీపారాధన, పేదవాడికి అన్నదానం చేయటం ముఖ్య కార్యక్రమాలు చేయడం ద్వారా భగవంతుని సేవ చేసినట్లు అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వడ్రంగి పని వారి కోసం మచిలీపట్నంలో కాలనీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తన తాత కూడా వడ్రంగి పని ద్వారా జీవితాన్ని ప్రారంభించారని గుర్తు చేసుకున్నారు. వైఎస్ఆర్సిపి యువ నాయకుడు పేర్ని కిట్టు మాట్లాడుతూ వడ్రంగి పని వారి యొక్క నైపుణ్యంతో రాష్ట్రవ్యాప్తంగా మచిలీపట్నానికి గుర్తింపు వచ్చిందని, క్రమం తప్పకుండా ఆర్థిక సమారాధన జరుపుతున్న మచిలీపట్నం వడ్రంగి పనివార్ల సంఘం ఇతర సంఘాలు కి ఆదర్శప్రాయమని అన్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సంపాదించినదానిలో ఆదా చేసుకోవాలని, పనిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం గజేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న విశ్వకర్మ యోజన, ముద్ర వంటి రుణాలను వడ్రంగి పనివాళ్ళు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడుతూ మారుతున్న కాలాన గుణంగా వృత్తిలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, మచిలీపట్నం వద్దని పనివారి సంఘం అధ్యక్షులు కొక్కిలిగడ్డ వడ్డికాసులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# పరిస్థితులు పర్యవేక్షించేందుకు కోస్తా తీర మండలాలకు ప్రత్యేక అధికారులు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మిచౌంగ్ తుఫాను పరిస్థితులను పర్యవేక్షించేందుకు కోస్తా తీర మండలాలకు ప్రత్యేక అధికారుల ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. తుఫాను ప్రభావిత ప్రాం తాలైన కోడూరు మండలానికి ప్రత్యేక అధికారిగా డివిజనల్ ఫారెస్ట్ అధికారి (సోషల్ ఫారెస్ట్రీ) కె. రాజశేఖర్, అవనిగడ్డ మండలానికి సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె. రాములు నాయక్, నాగాయలంక మండలానికి ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి జి. విజయలక్ష్మి, మచిలీపట్నం మండలానికి నగరపాలక సంస్థ కమిషనర్ జి. చంద్రయ్య, బంటుమిల్లి మండలానికి మార్కెటింగ్ ఏడి ఎల్. నిత్యానందం, కృత్తివెన్ను మండలానికి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బి.చంద్ర లీల, మోపిదేవి మండలానికి కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఎస్. గోవింద్ లను ప్రత్యేక అధికారులుగా కలెక్టర్ నియమించారు. అలాగే వివిధ శాఖల జిల్లా అధికారులను ఆయా మండలాలకు సమన్వయ అధికారులుగా కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. డిఆర్ఓ పెద్ది రోజా అన్ని మండలాల్లో తుఫాను పరిస్థితుల పర్యవేక్షణ, సమన్వయ బాధ్యతలు నిర్వర్తించాలని, నాగాయలంక, కోడూరు మండలాలకు సమన్వయ అధికారిగా డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, కృత్తివెన్ను బంటుమిల్లి మండలాలకు జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు, అవనిగడ్డ మోపిదేవి మండలాలకు జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర నాయక్, మచిలీపట్నం మండలానికి డ్వామ పిడి జీవి. సూర్యనారాయణ సమన్వయ బాధ్యతలు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. మచిలీపట్నం కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తుఫాన్ పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు అత్యవసర సహాయం, వాతావరణ సమాచారం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్లు 08672-252572 08672-252000 కు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ తో పాటు ఆర్డిఓలు, తీరం వెంబడి తహసిల్దారు కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# బ్రాహ్మణులు అన్ని రంగాలలో ఎదుగుతూ ముందుండాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బ్రాహ్మణులు అన్ని రంగాలలో ఎదుగుతూ, సామాజిక సేవా కార్యక్ర మాలలో ముందు ఉండాలని ప్రముఖ ఆడిటర్, కేతవరపు శివరాం కుమార్ అన్నారు. ఆదివారం గొడుగు పేట శంకరమఠంలో బ్రాహ్మణ సేవా సంఘం సర్వసభ్య సమావేశం, కార్తీక సమారా ధన కార్యక్రమాల్లో ప్రముఖ ఆడిటర్ కేతవరపు శివరాం కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మ ణులు అన్ని రంగాలతో పాటు, రాజకీయరం గంలో కూడా ముందుండాలని సూచించారు. గతంలో బ్రాహ్మణులు ఎంతో ఆర్థిక అభివృద్ధి చేసి, అన్ని రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నా రని, నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమా జంలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. బ్రాహ్మణులందరూ సంఘటితంగా ముందుకు వెళ్తే సాధించలేనిది ఏదీ లేదన్నారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వేమూరి రామకృష్ణారావు మాట్లాడుతూ బ్రాహ్మణులను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తూ రాజకీయ నాయకులు వారి అవసరాలను తీర్చుకుంటున్నారు అన్నారు. సదరు విషయాన్ని బ్రాహ్మణులు అందరూ గ్రహిస్తున్నారు అని, సరైన సమయంలో బ్రాహ్మణులందరూ స్పందిస్తారు అన్నారు. ఉదయం కార్తీక దామోదర పూజతో ప్రారంభమై బ్రాహ్మణ మహిళలచే లలితా సహస్రనామ పారాయణ, లోక సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన బ్రాహ్మణ ప్రముఖులు, ప్రముఖ ఆడిటర్, కేతవరపు శివరాంకుమార్, జార్జ్ కారినేషన్ ప్రధానోపాధ్యాయుడు, రెండు చింతల వెంకటరమణ, ప్రముఖ రచయిత, ముదిగొండ సీతారావమ్మ, ఆధ్యాత్మికవేత్త, వడ్ల మన్నాటి మారుతి దివాకర్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, వింజమూరి శివరాం, ఉపాధ్యక్షుడు, ఏ ఆర్కే మూర్తి, బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది, జొన్నవిత్తుల మల్లికార్జున ప్రసాద్, బ్రాహ్మణ సేవా సంఘం కోశాధికారి, మోపర్తి సుబ్రమణ్యం, బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, జమ్మలమడక సేతురామయ్య, పి. వి. ఫణి కుమార్, నిమ్మగడ్డ సత్య ప్రకాష్, కె. సత్యనారాయణ శర్మ, జె ఎస్ ఆర్ మూర్తి, బొడ్డపాటి కుటుంబరావు, కాను కొలను ఫణి కిరణ్ శర్మ, ప్రభాకరశర్మ, పాండు తదితరులు పాల్గొనగా, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బ్రాహ్మణులతో శంకరమఠం ఎంతో ఆహ్లాదంగా బ్రాహ్మణ యువతీ,యువకుల ఆటపాటలతో ఉప్పొంగిన ఉత్సాహంతో కార్తీక సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ నేతలు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనుండటంతో ఆ పార్టీ నేతలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. గత నెల 30వ తేదిన తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో 3 వ తేది ఆదివారం బ్యాలెట్ బ్యాక్సులను తెరిచి లెక్కించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం దిశగా దూసుకుపోతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో 10 సంవత్సరాల అనంతరం తెలంగాణాలో పాగా వేసేందుకు సిద్దమైంది. 2013 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాలుగా విభజించడం జరిగింది. విభజన అనంతరం రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవ్వడం కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. 2019 నవంబర్ లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అవనిగడ్డ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిడ్ల వీరరాఘవులు అన్నారు.

ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి డప్పులతో బాణాసంచా కాలుస్తూ, వంతెన సెంటర్ వరకు వచ్చి వంతెన సెంటర్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు నరహరిశెట్టి శ్రీమన్నారాయణ, ఆది రాంమోహన్‌రావు, ముస్లీం మైనారిటీ నాయకులు షేక్ గౌస్, పార్టీ బిసి నేతలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# నందిగామలో కాంగ్రెస్ పార్టీ నాయకుల భారీ సంబరాలు





**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలవటంతో నందిగామ గాంధీ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆదివారం సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేల్చారు. కేక్ కటింగ్, స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణలో ఫలితాల పై ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాలిటి సతీష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఆంధ్రలో కూడా కాంగ్రెస్ విజయ డంక మోగించనుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రస్తుత అవినీతి కేంద్రంగా ప్రభుత్వానికి గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు పనిచేస్తున్నారని తెలిపారు. మొన్న కర్ణాటకలో, ఇప్పుడు తెలంగాణలో, రేపు ఆంధ్ర లో కూడా కాంగ్రెస్ పార్టీ పున్నృతం అవుతాయని తెలిపారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. నందిగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. కర్ణాటక తెలంగాణ కాంగ్రెస్ భారీ మెజార్టీత గెలిచి మరోసారి ప్రజాస్వామ్యం బ్రతికే అని దానిని ఎలాంటి ప్రలోభాలకు జయించలేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలేటి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు కర్ల శ్యామ్, నందిగామ టౌన్ ప్రెసిడెంట్ కామా శ్రీను, మండల ప్రెసిడెంట్ గోపు నరేంద్ర, గింజుపల్లి అనిల్, జిల్లా కార్యదర్శి పెసరవెల్లి శ్యామ్, బాబు వేల్పుల శ్రీహరి, కనకపూడి వెంకటేశ్వరరావు, కూర గంటి ధర్మారావు, ఐలపోగు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ విజయంతో కొండపల్లి మున్సిపాలిటీలో స్థానిక కాంగ్రెసు పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో స్థానిక నాయకులతో పాటు ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ ఈ రోజు వచ్చిన ప్రక్కనే వున్న ఒకప్పటి మన రాష్ట్రము లో భాగమైన తెలంగాణాలో విజయం సాధించినందుకు ఆనందం తో ఈ రోజు కొండపల్లి “4 వంతెనల సెంటరులో స్థానిక నాయకులతో కలసి బాణాసంచా కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపు కొన్నాము అని అన్నారు. తెలంగాణ ప్రక్క రాష్ట్రము అయిన ‘కర్ణాటక లో విజయదుందిభి మ్రోగించి,మరలా ఈ రోజు ఉమ్మడి రాష్ట్రంలో బాగం అయిన తెలంగాణా రాష్ట్రంలో అక్కడ నాయకులు, కార్యకర్తలు కర్ణాటక విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రధాని మోడీ, కెసిఆర్ ను ధైర్యంగా,ఎదుర్కొని ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కష్టపడి ఈ రోజు విజయాన్ని అందుకోవటం చాల సంతోషంగా వుందని అన్నారు.ఇదే సూర్పి తో మేము కూడ కష్ట పడి 2024 లో జరిగే ఎన్నికలలో కేంద్రంలో అధికారంలోకి తీసుకు రావటానికి,అలాగే రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీని బలోపేతం చేయటానికి కృషి చేస్తాము అని అన్నారు.ప్రధానిగా రాహుల్ ను చేయటమే మా లక్ష్యం అని అన్నారు.కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలో ప్రజలు ఎలాగయితే అధికార మార్పు కోరుకున్నారో,రేపు 2024 లో జరిగే ఎన్నికలలో అటు దేశంలో ఇంకా జరగలిసిన మిగిలిన రాష్ట్రాలలో కూడా మార్పు కోరుకుంటారని,తప్పనిసరి గా మార్పు జరగనున్నది అని అని డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు.ఈ కార్యక్రమం లో జి కొండూరు మండల కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు చెరుకూరి హరికృష్ణ, మాజీ మెంబర్లు చెరుకు ఆనందరావు,రాగాల రాము,పోతురాజు థామస్ పాల్, యం లింగ రాజుజిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నందిగామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**కంచికచర్ల, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ, బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ మాదే, కేంద్రంలో మేమే, ఆంధ్ర లో బల పడుతాం అని ఎన్టీఆర్ జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షుడు మందా వజ్రయ్య అన్నారు. పట్టణంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు మందా వజ్రయ్య అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించి నెహ్రూ సెంటర్లో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మందా వజ్రయ్య మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటంతో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ బలపడడానికి అవకాశాలు మరింత మెరుగయ్యాయన్నారు. ప్రజలు మార్పు కోరుతున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీజేపీలు లోపాయి కారిగా ఒక్కటేనని ఆ రెండు పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్‌కు అత్యధిక అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంటుందని, కేంద్రంలో కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారని. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మందా వజ్రయ్య, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేల్పుల శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గోగినేని వెంకటేశ్వరరావు, నాగులు మీరా, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యాలయం పట్టాభి భవన్‌లో..



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవన్‌లో మచిలీపట్నం కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు కాంగ్రెస్ కార్యాలయం బయట చల్లపల్లి రోడ్డులో మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ఫలితంగానే తెలంగాణలో కాంగ్రెస్ పుంజుకుందని కెసిఆర్ ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు తరమగీతం పాడారని కుటుంబ పాలనకు అంతం పలికారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను నమ్మి సోనియా గాంధీ పై అపార గౌరవం విధేయతతో ఈ తీర్పునిచ్చారని ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానీకానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి కి భట్టి విక్రమార్క కి ఉత్తంకుమార్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు అబ్దుల్ మతీన్ కోక ఫణి భూషణ్ నల్లబోలు కుమారి, రజియా సుల్తానా, చిలుకోటి ప్రసాద్, కొడమంచిలి చంద్రశేఖర్, అఖ్తర్ అమ్మాజీ, శామ్యూల్ చౌదరి, హైదర్ ముప్పిడి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం పట్ల వెంకటలక్ష్మి అభినందనలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఫార్మర్ ఏఐసీసీ మెంబర్, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చలమల శెట్టి వెంకటలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ అధినేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు తెలంగాణ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ గెలుపుకి రేవంత్ రెడ్డి చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ భవన ప్రారంభోత్సవం







**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** కష్టాల్లో బాధల్లో ఉన్న తోటి మానవులను ఆదుకోవడంలో ఎంతో ఆనందం ఉందని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్మించిన నూతన కార్యాలయ భవనాన్ని స్థలదాత జన్యావుల సీతారామయ్య, రంగమ్మ దంపతులు కుమారుడు వెంకయ్య ప్రారంభించారు. అలాగే భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు అందించిన నెరుసు వేంకటేశ్వరరావు, బేబీ శకుంతల కుమారుడు రాజు మొదటి అంతస్తును ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రామచంద్రరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆంధ్ర ప్రదేశ్ లో 113 శాఖల్లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థల్లో సభ్యులు విద్యా, వైద్యం ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న మానవత శాఖ కార్యాలయాల్లో హనుమాన్ జంక్షన్ శాఖ దాతల సహకారంతో నూతన కార్యాలయ భవనం ఏర్పాటు చేసుకోవటం ముదావహమని అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు తాను వ్యవస్థాపకుడిని అయినప్పటికీ మారుబోయిన కోటేశ్వరరావు మానవతకు మూలస్తంబంలా నిలిచారని ప్రశంసించారు.

దెందులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పన కనక దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ మానవతా లో తాము సభ్యులుగా ఉండి పాలు పంచుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మానవతా వాదులందరు భాగస్వామ్యం కావాలన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మెన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. హనుమాన్ జంక్షన్ శాఖ భావన నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మానవత అధ్యక్షులు కూరెళ్ళ సుబ్బాచారి అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో గోదావరి జిల్లాల సెంట్రల్ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు, కృష్ణా జిల్లా అధ్యక్షులు పొట్లూరి వీర శేషగిరిరావు, కడప జిల్లా సెంట్రల్ కమిటీ చైర్మన్ రామాంజనేయ రెడ్డి, మానవత శాఖ సెక్రెటరీ కళ్లేపల్లి నారాయణ రావు, ఘంటా సత్యనారాయణ, నారగాని కొండలరావు తో పాటు జన్యావుల సత్యన్నారాయణ, వడ్డి రాజేశ్వరరావు, వీరమాచినేని నాగయ్య, ముదిగొండ శాస్త్రి, సీతాల ప్రసాద్, పి వి ఎస్ చలంతో పాటు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన శాఖల ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మానవత డైరీని రామచంద్ర రెడ్డి ఆవిష్కరించారు. మానవత కు స్థలం ఇచ్చిన దాతలను, భనన నిర్మాణానికి సహకరించిన దాతలందరిని మేమంటోలు అందించి సత్కరించారు.



## రైతు నాయకులు జ్వాలా ప్రసాద్ జన్మదిన వేడుకలు

**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాల ప్రసాద్ జన్మదిన వేడుకలు పట్టణంలో నెహ్రూ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. జ్వాల ప్రసాద్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో కేక్ కటింగ్ నిర్వహించి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ యూత్ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దు...



**కృత్తివెన్ను డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా కృత్తివెన్ను మండల పరిధిలో ఉన్న తీర గ్రామాలలో మండల అధికారులు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని ఆదేశించారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యుత్ మత్స్య శాఖ స్థానిక అధికారులు, నాయకులు అందుబాటులో ఉండటం జరుగుతుందని కృత్తివెన్ను మండల కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఏమైనా సమస్యలు ఉంటే సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రామకోటేశ్వరరావు, ఎంపీడీవో పిచ్చి బాబు, మత్స్య శాఖ అధికారులు, మండల సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, మత్స్యకార రాష్ట్ర డైరెక్టర్ మైల వీర్రాజు,సొసైటీ ప్రెసిడెంట్ ఏడుకొండలు, సచివాల కన్వీనర్ కొప్పాడ సురేష్, స్థానిక నాయకులు పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు కార్యక్రమంలో కమిషనర్ జయరాం



**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలో ఇంటింటి ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డిల్లి రావు నందిగామ నియోజకవర్గ ఈ ఆర్వో అయినటువంటి ఆర్డీవో సాయి బాబు పట్టణ ఏ ఈ ఆర్ ఓ అయినటువంటి మునిసిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం ఆదేశాల మేరకు ది.02-12-2023, 03-12-2023 తేదిలలో పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రములలో ప్రత్యేక ఓటరు నమోదు ప్రచార దినో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆదివారం పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు ప్రచార దినోత్సవంలో జనవరి 1 2024 నాటికి 18 సంవత్సరముల వయసు నిండే యువతి యువకులు, అర్హత కలిగి ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకొని వారి నుండి ఫామ్ 6లు, ఓటరు జాబితాలో అభ్యంతరాలకు సంభందించి ఓటరు జాబితాలో సవరణ, ఓటు బదిలీ తనిఖీ చేసినారు. అక్కడికి వచ్చిన ఓటర్లను, బూత్ లెవెల్ ఏజెంట్ లను ఓటర్ల జాబితాలో ఉన్నటువంటి ఓట్లు సక్రమంగా ఉన్నవి లేనివి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో సూపర్ వైసర్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బస్సు యాత్ర రూట్ మ్యాప్, సభా వేదిక స్థల పరిశీలన





**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్:** బస్సు యాత్ర రూట్ మ్యాప్, సభా వేదిక స్థలాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పరిశీలించారు.డిసెంబర్ 5 న గాంధీ సెంటర్‌లో భారీ బహిరంగ సభ,నందిగామ శివారు వై జంక్షన్ వద్ద బస్సు యాత్రకు స్వాగతం పలికి, రైతు పేట - ఎన్టీఆర్ (సీఎం) రోడ్డు నుండి - మున్సిపల్ కార్యాలయం - బిఎస్ఎన్ఎల్ కార్యాలయం మీదుగా గాంధీ సెంటర్ కు వచ్చేలా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు.జగనన్న నాలుగేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించిన సంక్షేమాభివృద్ధిని వివరించేందుకే సామాజిక సాధికార బస్సుయాత్ర అని అన్నారు. నందిగామ నియోజకవర్గంలోని 4 మండలాల నుండి సుమారు 10 వేల మంది భారీ బహిరంగ సభకు వస్తున్నట్లు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు.బడుగు, బలహీన, అట్టడుగు, వెనుకబడిన వర్గాలను రాజ్యాధికారంలో భాగం చేస్తూ.. రాష్ట్ర మంత్రివర్గంలో 17 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జగనన్న అవకాశం కల్పించారు అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు.నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీ, నా మైనారిటీ అంటూ వారిని అక్కున చేర్చుకొని.. 65% శాతానికి పైగా ఎమ్మెల్సీలుగా, రాజ్యసభ సభ్యులుగా, నామినేటెడ్ పదవుల లోను వారికి ఉన్నత అవకాశాలు కల్పించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే అన్నారు.సామాజిక సాధికార బస్సు యాత్రకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు కదిలి వచ్చి విజయవంతం చేయాలని మంచి చేసిన జగనన్న ఆశీర్వదించేందుకు బస్సు యాత్రకు వచ్చి మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ కన్స్‌ర్వేన్స్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం





**నందివాడ, మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ కన్స్ ర్వేన్సి అసిస్టెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సర్వసభ్య సమావేశం సంఘ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.ఎస్.ఆర్. ఎస్.శర్మ అధ్యక్షతన గుడివాడ ఇరిగేషన్ సబ్ డివిజన్ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో శర్మ మాట్లాడుతూ సంఘ సమస్యలు డిజిగ్నేషన్ మార్పు పిఆర్సి స్కేల్స్ 2024 డైరీ, ఇతర సమస్యలపై మాట్లాడి తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సంఘ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కోటిలింగం,వైస్ ప్రెసిడెంట్ టి.అప్పారావు, ఎం. పెద్దిరాజు,జాయింట్ సెక్రెటరీ ఎస్.కె.మహమ్మద్ రఫీ, కోశాధికారి ఎం.సుందర శాస్త్రి,, సర్కిల్ ప్రెసిడెంట్స్, సెక్రటరీలు ఇతర సభ్యులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి విజయనగరం,బొబ్బిలి, విశాఖపట్నం,రాజమండ్రి, తెనాలి,గుంటూరు, విజయవాడ,తదితర దూర ప్రాంతాల నుండి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం కొసమెరుపు.

## అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆదివారం మచిలీపట్నం 7వ డివిజన్ లో రానున్న రోజుల్లో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక చంద్రబాబు తోనే సాధ్యమని బలంగా నమ్మి భారతీయ జనతా పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి నూతనంగా జాయిన్ అయినా 7వ డివిజన్ నుంచి నూకల శేషయ్య నాయుడు నివాసం వద్ద ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మచిలీపట్నం నియోజవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం, మాజీ జెడ్పీటీసీ సభ్యులు లంకే నారాయణా ప్రసాద్ గారి,పల్లపాటి సుబ్రహ్మణ్యం గారు, నగర అధ్యక్షులు ఇలియాస్ షా షా గారు, ప్రధాన కార్యదర్శి పిప్పల్ల వెంకట కాంతారావు గారు. తలారి రాంబాబు గారు, ఐదు డివిజన్ ఇంచార్జ్ రామాగాని రత్న, జనసేన 7 డివిజన్ ఇంచార్జీ రాజా, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వృక్షజాతిని సంరక్షించాలి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** భవిష్యత్ తరాలకు కూడా మేలు చేకూర్చే వృక్షజాతిని సంరక్షించాలనే నిగూడ సందేశాన్ని వన సమారాధన అందిస్తోందని మాజీ ఫార్మర్ మున్సిపల్ చైర్ పర్సన్, అంతర్జాతీయ గ్రీన్ కో డైరెక్టర్ చలమలశెట్టి వెంకటలక్ష్మి అన్నారు. మంగినపూడి రోడ్డు లోని కొండపల్లి గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన కార్తీక వనసమారాధన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాన వాళి మనుగడుకు ఎంతో మేలు చేసే వృక్షజాతిని సంరక్షించాలనే సందే శాన్ని ప్రకృతి వనభోజనాలు మన అందిస్తున్నాయ న్నారు. వనభోజనాలు, కార్తీక మాస పూజ విధుల్లో ముఖ్యమైనదన్నారు. చల్లని గాలులకు ఆలవాలమైన మచిలీపట్నం సముద్రతీర వాతావరణం ప్రకృతి ప్రేమికులకు ఎంతో ఇష్టమవుతుందని, పర్యావరణ అభిలాషలకు ఇది ఒక స్వర్గసీమని ఆమె అభివర్ణించారు. ప్రకృతికి ప్రాధాన్యతనిస్తూ మొక్కలు విరివిగా పెంచాలని ఆమె అభిప్రాయపడ్డారు. తాను ఈనాటికి మచిలీపట్నం అభివృద్ధిలో భాగస్వామి అవుతానని చలమలశెట్టి వెంకటలక్ష్మి పేర్కొన్నారు. మచిలీపట్నం వాసులకు ఆహ్లాదాన్ని కలిగించేలా పచ్చదనం వెల్లివిరిసే ఆధునిక హంగులతో వినోదాన్ని పంచే ఒకసారి సుందరమైన పార్కు ని అభివృద్ధి చేయనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే అందరూ సంతోషంగా ఉండాలని కాంక్షిస్తూ మచిలీపట్నంలో సంతోషిమాత దేవాలయం నిర్మించడం జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మచిలీపట్నంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు రాజకీయాలకతీతంగా చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

# తెలుగుదేశం,జనసేన పార్టీల ఆధ్వర్యంలో వన సమారాధన



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** రూరల్ మండల పరిధి కొత్తూరు తాడేపల్లి గ్రామ శివారు త్రిమూర్తు రాజు మామిడి తోటలో ఆదివారం సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమా మహేశ్వర రావు, కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేసినేని శివనాథ్ (చిన్ని), సెంట్రల్ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ, రాష్ట్ర, జిల్లా,నగర తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన సంబంధించిన నగర రాష్ట్ర నాయకులకు సన్మానం చేశారు . ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ ఈరోజు తెలుగుదేశం, జనసేన కుటుంబ సభ్యుల మధ్య వన సమారాధన కార్యక్రమం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, సుమారు 7వేల నుంచి 8వేల మంది వరకు వనభోజనం కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం లాంటిదని, ప్రతి సంవత్సరం కూడా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఒక కుటుంబం వలే అందరినీ పిలిచి, వనభోజనాలు నిర్వహించుకోవడం సాంప్రదాయమని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు బలముగా వీచినాయని, తెరాస ఓటమికి దారితీసిందని,అదే ఆంధ్రప్రదేశ్లో కూడా పునరావృతం కాబోతుందని,ఈ వైసిపి ని ఇంటికి పంపించే రోజు అతి తొందరలోనే ఉన్నదని,గత తెలుగుదేశం ప్రభుత్వనికి, ఇప్పుడు ఉన్న ఈ వైసీపీ ప్రభుత్వానికి వ్యత్యాసం ప్రజలు గమనిస్తున్నారని, కచ్చితంగా రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని తెలిపారు. ఈరోజు తెలుగుదేశం,జనసేన కుటుంబ సభ్యులను అందరినీ పిలిచి వారితోపాటు సహబంతి భోజనము చేయడం చాలా ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, ,ఘంటా కృష్ణమోహన్, దాసరి కనకారావు, అమర్నాథ్ గౌడ్, చరణ్ సాయి, బొలిశెట్టి శేషుబాబు,తదితర నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



## కృష్ణాజిల్లా ఫెన్సింగ్ బాల, బాలికల జట్ల ఎంపికలు

**గన్నవరం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, మల్లికార్జున పాఠశాలలో ఆదివారం సాయంత్రం కృష్ణా జిల్లా ఫెన్సింగ్ సంఘం ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాల బాలికల ఫెన్సింగ్ జాట్ల ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలు కృష్ణాజిల్లా ఫెన్సింగ్ సంఘ ప్రధాన కార్యదర్శి నాగం సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కృష్ణాజిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారని కృష్ణాజిల్లా ఫెన్సింగ్ సంఘ ఇంచార్జ్ ధనియాల నాగరాజు తెలిపారు. విజయనగరం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ఈ నెల 8, 9, 10 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో కృష్ణా జిల్లా జట్టు నుండి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కోకో సంఘ కార్యదర్శి సత్యప్రసాద్, కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ సంఘ కార్యదర్శి విజయకుమార్ గోగులమూడి, శ్రీలత, చైతన్య, వ్యాయమ ఉపాధ్యాయులు రాంబాబు, బాలకృష్ణ, గౌస్య బేగం, తాన్య, హరి పాల్గొన్నారు.

## జిల్లాలో రెండు రోజులు పాఠశాలకు సెలవు

**విజయవాడ డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫాను కారణంగా జిల్లా లో విస్తారంగా వర్షాలు ఈదురుగాలులు వీయనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా జిల్లాలో పాఠశాలలకు సోమ, మంగళ వారం రెండురోజులు సెలవు ప్రకటిస్తునట్లు జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీ రావు అధికారులను ప్రకటనలో తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ముందు జాగ్రత్త చర్యలలో భాగం గా ఈ నెల 4 5 వ తేదీలు సోమ,మంగళ వారాలలో జిల్లా లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు మేనేజ్మెంట్ పాటశాలలకు సెలవు ప్రకటించినట్లుజిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ప్రకటన లో తెలిపారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

### తమ్మిన సతీష్ దంపతులు చేతులు మీదుగా అన్న ప్రసాద వితరణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా శ్రీ దుర్గా గాయత్రి అర్చక యాగ్నిక పురోహిత సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ వీర వెంకట రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగాయి. గాయత్రీ అర్చక యాగ్నిక పురోహిత సేవా సంఘం అధ్యక్షులు విన్నకోట శ్రీనివాసరావు శర్మ చేతులు మీదుగా పుణ్య దంపతులతో ఈ సామూహిక వ్రతాలు చేయించారు. సాయి రామ్ థియేటర్ సెంటర్‌లోని 'టీ స్టాల్ అధినేత' తమ్మిన సతీష్ దంపతులు వితరణతో భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఐతే ముత్తైదువులకు ఎంతో పవిత్రమైనదిగా భావించే కార్తీక మాసంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయించడం ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తోంది. ఇలాంటి వ్రతాల్లో పాల్గొన్న దంపతులకు మనోవాంఛ ఫలిస్తుందనే నమ్ముకున్న దంపతులు ఏడాదికేడాది పెరుగుతున్నారని శ్రీనివాసరావు శర్మ తెలిపారు.

## పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలెక్షన్ క్యాంపెయిన్ నిర్వహించిన పశ్చిమ తహసీల్దార్ జాహ్నవి



**విజయవాడ మేజర్ న్యూస్ :** అధికారులు తమ తమ కార్యాలయాలు వదిలేసి కార్యనిర్వహణ దిశగా అడుగులు వేస్తున్నారు. నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో జరిగిన ఎలక్షన్ క్యాంపెయిన్ డే లో భాగంగా విజయవాడ పశ్చిమ తహశీల్దారు, (ఏ ఈ ఆర్ ఓ) పి జాహ్నవి తన పరిధిలో గల 50 పోలింగ్ కేంద్రాల ను సందర్శించారు. బి ఎల్ ఓ లకు తగు సూచనలు చేశారు. ఫార్మ్ 6 నందు కొత్తగా ఓటు నమోదు కు వచ్చిన యువత తో ఓటు ఆవశ్యకత వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎల్ ఓ లు అందుబాటులో వుంటారని ఈ అవకాశం వినియోగించుకోవాలని జాహ్నవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఫోటోగ్రాఫర్ల కార్తీక సమారాధన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రాఫర్ల సంక్షేమం భవనం కోసం సహాయ సహకారాలు అందిస్తామని మచిలీపట్నం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ వైఎస్ఆర్సిపి నాయకులు పేర్ని కిట్టు అన్నారు. మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్కులో కార్తీక వన సమారధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసుకుని బంధువులు స్నేహితులు కలిసి భోజనం చేయటం మంచి సంస్కృతి సాంప్రదాయాలకు పునాది అని అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు పేర్ని కిట్టు మాట్లాడుతూ జీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి కార్తీక సమారాధన దోహదపడతాయని, స్నేహం సౌరతత్వం పెంపొందించుకోవడానికి కార్తీక సమారాధన ఉపయోగపడతాయని అన్నారు. ఫోటోగ్రాఫర్లు సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర న్యాయ సలహాదారులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ భారతదేశంలో కెమెరా సృష్టికర్త డాగ్రే కాంస్య విగ్రహాన్ని స్థాపించిన ఘనత మచిలీపట్నం ఫోటోగ్రాఫర్లు దక్కిందని అన్నారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కార్తిక సమారాధన నిర్వహించడం మంచి సాంప్రదాయానికి శ్రీకారం అన్నారు. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే భవనానికి లంకిశెట్టి బాలాజీ 25,000 రూపాయలు విరాళం ప్రకటించారు.

సంఘ అధ్యక్షులు చిలంకుర్తి శేషు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సంఘ గౌరవ అధ్యక్షులు కొక సత్యనారాయణ సంఘ భవన్ నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళం ప్రకటించారు. ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ కుటుంబ సభ్యులతో వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. డాక్టర్ నల్లమోతు రంగనాథ్ మాట్లాడుతూ మచిలీపట్నం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అందరికీ ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి అనంత్, కార్యవర్గ సభ్యులు, ఒకటో డివిజన్ కార్పొరేటర్ జోగి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ భద్రావతి భావనా ఋషి స్వామి వార్ల ఆలయ కళ్యాణ మండపం నిర్మాణం



**గన్నవరం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం, వెంకట నరసింహాపురం కాలనీలో కోటి రూపాయల వ్యయంతో శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి ఆలయం కళ్యాణ మండపం నిర్మిస్తున్నట్లు గన్నవరం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దామెర్ల నారద ముని తెలిపారు. ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. దాతల సహకారంతో నిర్మించే ఈ ఆలయ నిర్మాణపు పనులు దాదాపు 50 శాతం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన 50 శాతం పనులు పూర్తి చేసేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ స్థలం మంజూరు చేయించడంతోపాటు, రూ.10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినందుకు సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సందర్భంగా దాతలను పేరుపేరునా అభినందించారు. మిగిలిన పనులు పూర్తి చేసేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని నారద ముని పిలుపునిచ్చారు. పద్మశాలియ సంఘం జిల్లా అధ్యక్షులు మత్తే రామచంద్రరావు మాట్లాడుతూ కోటి రూపాయల వ్యయంతో గన్నవరం పద్మశాలి సేవా సంఘం ఆలయ కళ్యాణ మండపం నిర్మించటం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలో గన్నవరం పద్మశాలి సేవా సంఘం సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందంజలో ఉందన్నారు. సభలో సంఘ నాయకులు పెద్ది అమరలింగేశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సామల ఆంజనేయులు, కౌతవరపు రామకృష్ణ, నందం బుజ్జిబాబు, తమ్మిశెట్టి రఘుబాబు, భావన ఋషి, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులకు స్కాలర్ షిప్‌లు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నిరుపేద ప్రతిభావంతులకు విజయవాడకు చెందిన రాయల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్‌లు పంపిణీ చేశారు. ఆదివారం ఎస్.బి.ఎ రోడ్డులోని ఎ1 ఫంక్షన్ హాల్‌లో రాయల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ పేటేటి పుల్లయ్య ఆద్వర్యంలో స్కాలర్ షిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొండాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్ షిప్ మహోత్సవం నిర్వహించారు. నిరుపేద కుటుంబాలలో జన్మించి విద్యలో ప్రతిభ చూపిన 49 మంది విద్యార్థులకు రూ.3.59 లక్షలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్త బొండాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ అధినేత బొండాడ రాఘవేంద్రరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చదువులో ప్రతిభ కలిగిన విద్యార్థులు డబ్బు లేక చదువును మధ్యలో ఆపేయకూడదని, గతంలో అయితే ఫీజు చెల్లించలేక చదువులు మధ్యలోనే ఆగిపోయేయని, నేడు దాతలు ఎంతో మంది వారి వారి స్థాయిని బట్టి ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని, అందులో భాగంగానే రాయల్ సర్వీస్ ట్రస్ట్ ఆ్వర్యంలో ప్రతిభ గల పేద విద్యార్థులను చదివించేందుకు హాస్టల్ నెలకొల్పుతున్నట్లు చెప్పారు. ఈ హాస్టల్‌లోనే ప్రతిభ గల అధ్యాపకులచే కోచింగ్‌లు కూడా ఇవ్వడం జరుగుతుందని, నేడు పేద విద్యార్థులు దాతల సహకారంతో ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి వారి స్థాయి బట్టి నిరు పేద ప్రతిభ గల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. చదువుకునే సమయంలో నేను కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోన్నానని ప్రతిభ గల విద్యార్థిని కావడంతో నేడు ఉన్నత శిఖరాలు అధిరోహించి నేను పడ్డ కష్టాలు నేటి యువత పడకుండా నాకు ఉన్నంతలో ప్రతిభ గల పేద విద్యార్థులను సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా రాయల్ సర్వీస్ ట్రస్ట్ ఆద్వర్యంలో బొండాడను దుస్సాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. విశిష్ఠ అతిథిగా పాల్గొన్న డివిజినల్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ మురళీధర్ మాట్లాడుతూ నేడు ప్రతిభ గల విద్యార్థులకు చేయూతనందించడం జరుగుతుందని, చేయూతనందుకున్న విద్యార్థులు వారి వారి ఉన్నత శిఖరాలు అధిరోహించిన అనంతరం మరో పది మంది నిరు పేదలకు చేయూతనందించే విధంగా తయారు కావాలని నేటి యువత విద్యార్థి దశ నుండే అలవరుచుకోవాలన్నారు. తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ మాట్లాడుతూ చదువులో ప్రతిభ చూపిన విధంగానే సాటి వారికి సహాయపడే తత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ముందుగా విద్యార్థుల సర్టిఫికేట్స్ పరిశీలించి విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి గుండపు చంద్రశేఖర్, గాజుల రామారావు, ట్రస్ట్ జీవితకాల సభ్యులు విశ్వనాథుని వాసులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## రేపే సాధికార బస్సు యాత్ర
### ఎమ్మెల్సీ అరుణ్ కుమార్

**చందర్లపాడు, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ" ముఖ్య నాయకులతో బస్సు యాత్రపై సన్నాహక సమావేశం డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆత్మగౌరవాన్ని ప్రతిభంబించేలా సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తాం అన్నారు. నందిగామలో డిసెంబర్ 5 న నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రలి కు ప్రతి గ్రామంలో ప్రజలను ఇంటికి వెళ్లి ఆహ్వానించండి. రాజ్యాధికారంలో బడుగు, బలహీన, అట్టడుగు, వెనకబడిన వర్గాలకు పెద్దపేట వేస్తూ 51% శాతం పదవులను వారికే కేటాయించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కింది. వారికి ఉన్నత అవకాశాలు కల్పించి, గౌరవ స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు డిసెంబర్ 5 న జరగబోయే సామాజిక సాధికార యాత్రకు పెద్ద సంఖ్యలో తరలి రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు శుభాకాంక్షలు తెలిపిన సీపీఎం



**నందివాడ, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు గుడివాడ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.సి.పి.రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులను పట్టించుకోవడంలేదని వికలాంగులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లకి పరికరాలు బ్యాటరీ బండ్లు,స్టిక్స్,వీల్ చైర్స్, చెవుటి మిషన్లు,బూట్లు వివిధ రకాల బూట్లు ఈ నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం అందించడం లేదని, వికలాంగుల, సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వికలాంగు లకు పెన్షన్ పెంచాలని అంతోదయం కార్డులు ఇవ్వాలని, మహిళల వికలాంగులకు రక్షణ కల్పించాలని విద్య ఉద్యోగాలు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వికలాంగులు ఆర్థికంగా నిలదొక్కోవటానికి బ్యాంకు రుణాలు ఇప్పించాలని కోరారు. ప్రభుత్వం మమ్మల్ని చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి రజిని సయ్యద్ హుస్సేన్, గుడివాడ రాజేష్,అహ్మద్ వి వెంకటేశ్వరరావు,కామేశ్వరరావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999